# ఐఅండ్ పిఆర్ శాఖ డిడి జయమ్మకు అవార్డు



**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** కర్నూలు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే జయమ్మకు గణతంత్ర వేడుకల సందర్భంగా అవార్డు అందించారు. సమాచార శాఖ డిడి గా జయమ్మ చాలా విషయాలలో విశేషమైన ప్రతిభ కనబరిచారు. కర్నూలు నగరంలో జీఎస్టీ సంబంధిత ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమంలో ఆమె పాత్రికేయులకు సమాచారం ఇవ్వడంతో పాటు, వాహనాలు ఏర్పాటు, ఉన్నతాధికారులకు పాత్రికేయులకు వారధిగా నిలిచారు. ప్రధాని పర్యటనలు సమాచార శాఖ 24 గంటలు పని చేసింది. అదే విధంగా గ్రీన్ కో ప్రాజెక్టు సందర్శనకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రుల పర్యటనలు తదితర విషయాలలో మీడియాకు సమాచారం ఇవ్వడంతో పాటు కార్యక్రమం లో పాత్రికేయులు పాల్గొనేందుకు రవాణా సౌకర్యాలు చేశారు. చాలా కార్యక్రమాల్లో జయమ్మ చాలా శ్రమించారు. తాజాగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కాలిపోయిన సంఘటనలో సమాచార శాఖ ద్వారా సమాచారం అందించారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారుల కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ.. జిల్లాలో పాత్రికేయులకు సమాచారం అందిస్తూ.. పాత్రికేయుల ప్రశంసలు పొందారు. ఆమెకు అవార్డు రావడంపై జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు, స్థానికులు హర్షం వెలుగుచ్చారు.

## నంద్యాలలో ఘనంగా..
# 77వ.. గణతంత్ర దినోత్సవ.. వేడుకలు..!

**పరేడ్ మైదానంలో దేశభక్తి సందడి**
**అలరించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు**

**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్తః ప్రతినిధిః** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయి జాతీయ పతకాన్ని అవిస్కరించి రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్‌తో కలిసి పరేడ్‌ను పరిశీలించారు.

• వివరాలు 2లో







# గణతంత్ర వేడుకల్లో..నిర్లక్ష్యం..!

- పరువు తీసిన విద్యాశాఖ
- సాంస్కృతిక కార్యక్రమాల్లో జాతీయ జెండాతో.. సమానంగా రాజకీయ జెండా..!
- విద్యాశాఖ నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం
- ఆ తప్పు జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికే అవార్డు
- తప్పులు ఎత్తి చూపినా మామూలే అనే రీతిలో అధికారులు

• వివరాలు 2లో



భరతజాతి పరువు ప్రతిష్టలకు ప్రతిరూపం మువ్వన్నెల జాతీయ జెండా.. ప్రతి భారతీయుడు కచ్చితంగా గౌరవించాల్సిన జెండా మనది. ఏ చిన్న పొరపాటు జరిగినా చాలా పెద్ద పనిష్మెంట్ ఉంటుంది.. అది మన జాతీయ జెండాకు ఇచ్చే విలువ.. అయితే మన కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులకు జాతీయ జెండా విలువ తెలిసినట్లు లేదు.. మూడు రంగులు ఉన్న రాజకీయ పార్టీ జెండాలను సైతం జాతీయ జెండాలుగా చూపించారు.. అది కూడా ఎక్కడో కాదు.. గణతంత్ర వేడుకల్లో .. జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లోని సాంస్కృతిక కార్యక్రమాలలో.. ఇక్కడ విచిత్రం ఏమిటంటే పరేడ్ కు హాజరైన ప్రజలందరూ విద్యాశాఖ నిర్లక్ష్యానికి దుమ్మెత్తి పోస్తుండగా.. ఉన్నతాధికారులు మాత్రం ఆ పొరపాటు జరిగిన కార్యక్రమానికి అవార్డు ఇచ్చారు. విద్యాశాఖ నిర్లక్ష్యం ఉన్నతాధికారులను సైతం తప్పుదారి పట్టించిందనటంలో సందేహం లేదు.. ఇది జాతీయ జెండాకు జరిగిన అవమానంగా అధికారులు భావిస్తారా.. లేక మూడు రంగుల బట్టకు ఏం జరిగితే మాకేం సంబంధం అంటారా..
వేచి చూడాల్సిందే..

కర్నూలు, ప్రభాతవార్త :





## జిల్లాలో అభివృద్ధి..
# సంక్షేమ ప్రగతి..!

- : గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రగతి ప్రదర్శన
- : స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనకు పటిష్ట చర్యలు
- : జీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాల దిశగా ముందడుగు





**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో భాగంగా జిల్లాలో సమగ్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వివరించారు. 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డి.ఐ.జి మరియు ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల..





2లో

# మహిమా న్వితుడు.. శ్రీ సిద్దేశ్వరుడు..!

**- కొలిచే వారికి కొంగు బంగారం శ్రీ సిద్దేశ్వరుడు**





**హొళగుంద, జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళ గుంద గ్రామంలోని కొండ గుహలో స్వయంభుగా వెలసిన మహిమాన్వితుడు శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవ కార్యక్రమం అశేష భక్తజనం మద్యం అంగరంగ వైభవంగా జరుగనుంది. వారం రోజుల పాటు జరిగే రథోత్సవ ఉత్స వాల్లో భాగంగా కంకణాధారణ కార్యక్రమం, నందిఉత్సవం, ధ్వజోత్సవం వైభవంగా జరుగుతాయి. మహా రథోత్సవ కార్యక్రమం వేలాది మంది భక్తుల మద్య అంగరంగ వైభవంగా జరుగనుంది. రథోత్సవ ఉత్సవాల్లో ప్రత్యేకమైన ఘట్టం లంకాదహన కార్యక్రమం. శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరగబోతుంది. రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ సిద్దేశ్వర స్వామి సనిఇద్ధానం ఎంతో మహిమానిత్యం కలిగి ఉందన్నారు. కర్నూలు జిల్లాలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతం హొళగుంద నందు వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి 366సం॥ల క్రితం కొండా గుహల్లో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలు, కష్టాలు తీరుస్తూ ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల భక్తుల నుండి ప్రతినిత్యం పూజలు అందుకుంటున్నాడు. ప్రతి ఏడాది మాఘమాసం శుద్ధ దశమి రోహిణి నక్షత్రం నాడు జరిగే రథోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు. రథోత్సవ ఉత్సవాల్లో ప్రత్యేకమైన లంకా దహన కార్యకమ్రానికి సుమారు రూ.5లక్షలు వెచ్చించి రకరకాల రంగురంగుల బాణా సంచా కాలుస్తూ భక్తులను అలరించడం ఆనవాయితీ, శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా గత కొన్నేళ్లుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. కర్ణాటక సరిహద్దు మండలం కావడంతో అధికంగా కర్ణాటక ప్రాంత వాసులు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రావుకు ఉత్తమ అవార్డు

**మంత్రాలయం, జనవరి 26, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం అంతరాష్ట్ర చెక్‌పోస్టు ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌రావు ప్రభుత్వ ఉత్తమ అవార్డుతో సన్మానించింది. తన ఉద్యోగంలో అంకితభావంతో విధులు నిర్వహించడంతో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రకటించిన నేపథ్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్, కలెక్టర్ సిరి చేతులమీదుగా ఈ ప్రత్యేక అవార్డును సీఐ అందుకున్నారు. ప్రభుత్వం సీఐకు ఉత్తమ అవార్డు ఇవ్వడంతో తోటి సిబ్బంది మహమ్మద్, రమణబాబు, గులకన్న, శ్రవణ్‌లు హర్షం వ్యక్తం చేశారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా.. గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్తః** ప్రతినిధిః 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ కుటుంబ సమేతంగా హాజరై ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందికి మరియు పరిపాలన ఉద్యోగులకు



మిఠాయిలు పంచిపెడుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసపత్రాలు అందించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, సురేష్‌బాబు, కాళీ చరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా.. గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆదోనిటౌన్, జనవరి 26, ప్రభాతవార్త;** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని భాష్యం చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక భాష్యాం పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల అంకితభావం కలిగి ఉన్నత శిఖరాలను ధిరోహించాలని ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం రోజున మనకు పూర్తి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ బ్రాంచ్ ప్రిన్సిఆల్ రవిప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**- టీడీపీ కార్యాలయంలో...**

స్థానికటీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ప్రతిఒక్కరు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

**- నారాయణ పాఠశాలలో..**

పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీరెడ్డి, ఏజీఎం రమేష్కఉమార్, ఆర్‌టీవో సిసిరాదీప్తి పాల్గొన్నారు. జెండాను ఎగురవేసి వందనం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను తెలియజేశారు.



# పోలీసు శాఖ మహిళల రక్షణకు ఎప్పుడు అండగా ఉంటుంది : డీఎస్పీ భార్గవి



**కోసిగి, జనవరి 26, ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైన ఉందని ముఖ్యంగా మహిళల రక్షణకు పోలీసుశాఖ ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్పీ డాక్టర్ భార్గవి అన్నారు..సోమవారం కోసిగి సిఐ మంజునాథ్ అధ్యక్షతన, ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కోసిగిలో మహిళలకు, ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు, వేధింపులు, అన్యాయాలు ఎదుర్కొన్నాభయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలన్నారు.. అంతేకాక 112కు డయల్ చేయాలని, లేనిచో మహిళా హెల్ప్‌లైన్‌లుఇతర అత్యవసర సేవలు మహిళల భద్రత కోసం నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పోలీసుశాఖ మహిళల రక్షణకు ఎప్పుడు అండా ఉంటుందని భరోసా ఇచ్చారు..గ్రామస్తులు తమ పరిసర ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న అనుమానస్పద సంఘటనలను వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు..అనంతరం సిఐ మంజునాథ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై విస్రుతంగా అవగాహన కలిగి ఉండాలన్నారు..అనుమాస్పద లింకులు, ఎపికే ఫైళ్లు ఓపెన్ చేయడంతో బ్యాంకు ఖాతాల నుంచి నగదు పోయే అవకాశా ఉన్నాయని హెచ్చరించారు..ఎస్ఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఓటిపిలు, ఎటిఎం పిన్‌లుబ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరికి చెప్పరాదన్నారు.. ఎవరైన ఈలాంటి సైబర్ మోసాలకు గురైతే వెంటనే1930కు ఫోన్ చేయడం గానీ, పోలీసు వారిని గానీ సంప్రదించాలని సూచించారు.. మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నియమాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు..

# ఆదోని వైసీపీ ఆఫీస్‌లో.. గణతంత్ర వేడుకలు

**: రెడ్ బుక్ పాలన పై సాయి ప్రసాద్ రెడ్డి ఫైర్**

**ఆదోని క్రైమ్ జనవరి 26, ప్రభాతవార్త:** ఆదోని వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ గారు దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం దాన్ని పక్కనపెట్టి అరాచకమైన 'రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజలను వేధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో తిరిగి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో పట్టణ అధ్యక్షురాలు దేవా శ్రీలక్ష్మి, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మద్యం మత్తులో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం..

**- పెద్ద భూంపల్లిలో ఘటన..**

**పెద్దభూంపల్లి(కోసిగి), జనవరి 26, ప్రభాతవార్త :** తాగిన మత్తులో ఇంట్లో ఉన్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకున్న ప్రబుద్ధుడు.. మత్తుకు బానిసై కుటుంబాన్ని పోషించుకోలేక పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన సంఘటన కోసిగి మండలంలోని పెద్దభూంపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది..గ్రామానికి చెందిన ఎలకాటి నరసన్న అనే మద్య వయస్సు కలిగిన వ్యక్తి నిత్యం మద్యం సేవిస్తు ఉండడంతో భార్య, భర్తల మద్య గొడవ జరిగేది..ఇందులో భాగంగానే సోమవారం కూడా తెల్లవారు జామున మద్యంను సేవించి భార్యతో గొడవ పడ్డాడు.. కాగా ఈ గొడవలో తెల్లవారుజామున ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు..రాత్రి అంతా మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు..పెట్రోల్ పోసుకుని అంటించుకున్న వెంటనే మంటలు ఎగసి పడ్డాయి..గమనించిన చుట్టుపక్కల వాళ్లు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.. వెంటనే 108 అంబులెన్సుకు సమాచారం అందించగా మంత్రాలయం నుండి అంబులెన్సు వచ్చి కాలిపోయిన నరసన్నను ఎమ్మిగనూరు ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించినట్లు తెలుస్తోంది.. కాగా మద్యం మత్తులో ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో శరీరం చాలా వరకు కాలి పోయినట్లు తెలుస్తోంది..ఇతనికి భార్యతో పాటు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు..



# బాధ్యత.. మరింత పెరిగింది

## : సి.ఐ. విక్రమ సింహ

**కర్నూలు అర్బన్ జనవరి 26 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖమర్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ. విక్రమసింహ కు తాను చేసిన సేవలను గుర్తించి బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా సీఐ విక్రమసింహ జిల్లా కలెక్టర్ కు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

**: హైకోర్టు జడ్జి కె.శ్రీనివాసరెడ్డి : బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని పిలుపు**




**ఆదోనిలీగల్, జనవరి 26, ప్రభాతవార్త;** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని హైకోర్టు జడ్జి కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైకోర్టు జడ్జి కె.శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. హైకోర్టు అడ్వకేట్ కె.అన్నపూర్ణ, జడ్జిలు లీలాసాయి సుభాష్, తహసీల్దార్ శేషఫణి, చైర్మన్ విట్టా సతీష్, వైస్ చైర్‌పర్సన్ డా.విజయలక్ష్మి, కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




**- ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి కార్యాలయంలో...**
ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి కార్యాలయంలో జడ్జి పి.జె.సుధ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

**- ఐఎంఏ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు** :గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐఎంఏ ఆదోని ప్రజా ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర కె.ఎస్. వినయ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యత, ప్రజాసేవపై ఐఎంఏ నిబద్ధతను మరోసారి చాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సైదుల్లా, ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ ఆదిత్య, ట్రెజరర్ డాక్టర్ సందీప్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏవీఎస్ కార్తీక్, ఐఎంఏ విమెన్స్ వింగ్ చైర్మన్ డాక్టర్ బి.మనీష పాల్గొన్నారు.




**- ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలో..** ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలో, బాలుర, బాలికల కళాశాలలు, సమీకృత బాలికల హాస్టల్, హాస్టల్-1లలో ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటరాముడు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వార్డెన్‌లు నాగమద్దయ్య, కవితారెడ్డి, స్వామి దేవిసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ సోషైటి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**నంద్యాల హాస్పటల్, జనవరి 26, ప్రభాతవార్త:** పట్టణంలోని వైయస్సార్ నగరలో ఉన్న స్టార్ సోసైటి నేత సుభాష్ చంద్రబోస్ అవాసియ విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ నందు 77వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు.నంద్యాలజిల్లా బుడగజంగాలఅధ్యక్షుడు శిరసాలజమ్మన్న, మహిళా కార్యదర్శి సుంకమ్మ, హాజరై జెండావిష్కరణ చేశారు.ఎరుకల రాజేశ్వరమ్మ, స్టార్ సోసైటి ప్రధాన కార్యదర్శి గద్దంసుబ్బరాయుడు.హాస్టల్‌వార్డెన్ నాగలక్ష్మి,లక్ష్మిదేవి,కమలాభీ,హుస్సేన్‌భీ పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆస్పరి, జనవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో సోమవారం వాడవాడలా 77వ గణతంత్ర వేడుకలను అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో, పాఠశాలలో, బ్యాంక్‌ల నందు ఘనంగా జరుపుకున్నారు.రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ లో ఎంపిడివో గీతావాణి, పోలీసు స్టేషన్‌లో సి.ఐ.గంగాధర్, సొసైటిలో సీఈఓ నరసింహుడు,జిల్లా పరిషషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, వైద్యశాలలో డా.రఘురాంరెడ్డి, రిజిష్టర్ కార్యాలయంలో చంద్రశేఖర్, ఎంఆర్సీలో ఎంఈఓ2 తిరుమలరావు, శ్రీశక్తి భవనంలో కార్యదర్శి గీత, కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, ఏపిమోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సామీల, కేజీబీవీలో ప్రిన్సిపాల్ షారోన్ గణతంత్ర దినోత్సవ జెండాను ఆవిష్కారించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రైవేట్ పాఠశాలలో యాజమన్యం జెండా విష్కరణ చేశారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి



**జూపాడుబంగ్లా, జనవరి 26, ప్రభాతవార్త :** యువతి యువకులు స్వాతంత్ర సమరయోదులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని నందికొట్కూరు రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురష్కారించుకొని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సి.ఐ.బహుమతులు ప్రధానం చేశారు. సి.ఐ. స్వాతంత్ర సమరయోదుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులకు భంగం కలిగించకుండా ఉండాలని పిలుపు నిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్‌బాబు, కేజీబీవీ ఎపిఎస్‌ఢబ్ల్యూఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, యశోద, ఎఎస్ఐ సంజీవరావు, సిపిఐ మండల నాయకులు మగ్బూల్ బాషా, రాజు, సలీమ్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమంపై వ్యాసరచన పోటీలు




**నందికొట్కూరు, జనవరి 26, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఏఐటిఏ నందికొట్కూరు యూనిట్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం పురష్కారించుకొని సోమవారం మధ్యాహ్నం స్థానిక విజ్ఞాన జూనియర్ కళాశాలలో పట్టణంలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు భారత రాజ్యాంగము మరియు స్వాతంత్ర ఉద్యమము సంభంధించి క్విజ్ మరియు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐట రాష్ట్ర అధ్యక్షుడు చాంద్‌బాష, జిల్లా అధ్యక్షులు సలీంబాష హాజరయ్యారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో నైతిక విలువలతో కూడిన విద్య పై అవగాహన కల్పించారు. క్విజ్ పోటీలో శ్లోకా స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, జడ్పీహెచ్‌ఎస్ కోట మరియు సి.ఎస్.ఐ.స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం, విజయవాణి హై స్కూల్ తృతీయ స్థానాన్ని సాధించారు. రిటైర్డ్ హెచ్‌ఎం శోభారిణి, అధ్యాపకులు నకీబుద్దీన్, ఖాజాహుస్సేన్, నజీర్ అహ్మద్, ఉపాధ్యాయులు హాసీనాభీ, అసియాబేగం, కరీముల్ల, శేషాద్రినాయుడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఊరూరా.. వాడవాడల జాతీయ జెండా రెపరెపలు



**తుగ్గలి, జనవరి 26, ప్రభాతవార్త :** అఖండ భారతావని కీర్తి పతాకం రెపరెపలాడింది. ఊరూరా...వాడవాడలా మువ్వన్నెల జెండా ఊగిసలాడింది. దేశ 77వ గణతంత్ర దినోత్సవం రోజున గ్రామాల్లో జాతీయ జెండా దేశ భక్తికి ప్రతీకగా నిలిచింది. తుగ్గలి పోలీసు స్టేషన్‌లో ఎస్సై నరేష్, రెవిన్యూ కార్యాలయంలో తహాసిల్దార్ రవి, మండల పరిషత్‌లో ఎంపిడిఓ విశ్వమోహన్, తుగ్గలి హైస్కూల్ హెచ్‌ఎం అగస్టీన్, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపివో రామకృష్ణ, కేజీబీవీ స్కూల్లో ఎస్.ఓ.షహీన్, జొన్నగిరి స్టేషన్‌లో ఎస్సై మల్లికార్జున, ఉప్పర్లపల్లి సొసైటిలో సీఈఓ గిడ్డయ్య, జొన్నగిరి హైస్కూల్‌లో హెచ్‌ఎం బాబురావు, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, సర్పంచ్ ఓబులేషు, హాస్టల్ నందు వార్డెన్ రమేష్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ముందుగా మమానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం




**కొలిమిగుండ్ల, జనవరి 26, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో మరియు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ అవరణంలో సిఐ రమేష్‌బాబు జెండావిస్కరణ చేశారు. ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎం సుంకన్న ఆధ్వర్యంలో జెండావిస్కరణ చేశారు. పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు వడ్డే మహేష్ ఆధ్వర్యంలో పలకలు, పెన్నులు, పెన్సిల్లు, నోటు బుక్కులు అందజేశారు. బందార్లపల్లె ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నాయకులు కళ్యాన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థలకు, పలకలు, పెన్నులు పంపిణి చేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రుద్రవరం, జనవరి 26, ప్రభాతవార్తః** మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రెవిన్యూకార్యాలయంలో తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పోలీస స్టేషన్‌లో ఎస్ఐ జయప్ప, ఫారెస్టు కార్యాలయంలో సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ అధికారి ముర్తుజావలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెంకటరమణ, మోడల్ పాఠశాలలో సంగేపు నాగేశ్వర్‌రావు, కస్తూరిబా గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి శ్రావణి, పశువైద్యశాలలో ఏడి మనోరంజన్ ప్రతాప్, అలాగే మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అయా శాఖలకు చెందిన అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కర్నూలు మున్సిపల్, జనవరి 26, ప్రభాతవార్తః** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిఎస్‌ఎన్‌ఎల్ భవన్ కార్యాలయంలో కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్, డిప్యూటి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. ఈసందర్భంగా జాతిపతి మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్. జనరల్ మేనేజర్, డిప్యూటి జనరల్ మేనేజరులు మాట్లాడుతూ దేశప్రగతిలో బిఎస్‌ఎన్‌ఎల్ సేవలు మరువలేనివని తెలుపుతూ బిఎస్‌ఎన్‌ఎల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. భారతదేశంలో తయారుచేయబడిన 4జీ సేవలను ఎటువంటి సెక్యూరిటి పరమైన సమస్యలు లేకుండా నమ్మకంగా అతి తక్కువ ధరల్లో అందిస్తున 4జీ సేవలను అదరించమని ప్రజలను కోరారు.

## సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి



**కర్నూలు విద్య, జనవరి 26, ప్రభాతవార్తః** ప్రతిపౌరుడు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లస్టర్‌యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను అవిష్కరించి సెల్యూట్ చేశారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి, సిల్వర్ జూబ్లి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి, డీన్‌లు డా.నాగరాజుశెట్టి, డా.అక్తర్‌బాను, డా.వహీజ్ అహమ్మద్, కంట్రోల్ గ్రాఫ్ ఎగ్జామినేషన్స్ డా.బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు డా.ఎల్లా కృష్ణ, డా.దలవాయి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జిల్లా అవార్డుకు ఎంపికైన రుద్రవరం ఆదర్శపాఠశాల



**రుద్రవరం, జనవరి 26, ప్రభాతవార్తః** స్వచ్ఛ హరిత కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ చూపినందుకు రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలను స్వచ్ఛత హివం హరిత విద్యాలయం ఎస్‌హెచ్‌విఆర్ ఫైవ్‌స్టార్ రేటింగ్‌లో ఎంపికై సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిలా కలెక్టర్ రాజకుమారి, జేసీ కార్తీక్, ఎస్పీ సునీల్ షొరాణ్, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛత అవార్డును రుద్రవరం ఆదర్శపాఠశాల అందుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. విద్యాశాఖాధికారులు లక్ష్మీకి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## వైసీపీ నాయకులు అంబయ్యకు మాతృవియోగం



**పాములపాడు, జనవరి 26, ప్రభాతవార్తః** పాములపాడు మండలం లింగాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అంబయ్య తల్లి యల్లమ్మ (85) సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు యల్లమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంబయ్య కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. యల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళ్లు అర్పించారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పి రామేశ్వర్, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సామన్న, నాయకులు రంగస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు యల్లమ్మ మృతికి నివాళ్లు అర్పించి అంబయ్య కుటుంబానికి సంతాపం తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ, జనవరి 26, ప్రభాతవార్తః** అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పిహెచ్‌సీ వైద్యాధికారి డా.లిఖీత్‌రెడ్డి, జాతీయ జెండావిష్కరణ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి మెమోంటోలు ప్రధానం చేశారు. డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, ఆరోగ్యకార్యకర్తలు లక్ష్మీకళ, రాణి, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆశోక్, ఆసుపత్రి సిబ్బంది ధనలక్ష్మీ, రూత్ మేరి, కుసుమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాములపాడు జనవరి 26, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని పోలీస్‌స్టేషన్ తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, సింగిల్‌విండో సొసైటి, సచివాలయాలు, వివిధ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపాలు,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటి ఎంపీడీవో సులోచన, సింగిల్ సొసైటి నందు చైర్మన్ గోవిందులు జెండాలు అవిస్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**చాగలమర్రి, జనవరి 26, ప్రభాతవార్తః** మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, పశువైద్యశాలలో ఏడి వరప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌కుమార్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో డిప్యూటి ఎంపీడీవో తారకేశ్వరీ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ వెంకటకృష్ణయ్య, పలు ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా విజయ్‌కుమార్



**చాగలమర్రి, జనవరి 26, ప్రభాతవార్తః** ఉత్తమ తహశీల్దార్‌గా చాగలమర్రి మండల తహశీల్దార్ విజయ్‌కుమార్ అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర రాజకుమారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఈపురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి నిరంతరం నిష్పక్షపాతంగా కృషిచేస్తానన్నారు. అధికారులు, మండలప్రజలు అభినందించారు.

## సేవకు సన్మానం.. బాధ్యతకు బహుమానం





**బండిఆత్మకూరు, జనవరి 26, ప్రభాతవార్తః** ప్రతి ఉద్యోగి బాధ్యతలో నిస్వార్థంగా చేసిన సేవలకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సేవకు సన్మానం బాధ్యతకు బహుమానం అన్నట్లుగా బండిఆత్మకూరు మండలంలో తమ శాఖల్లో అత్యుత్తమ సేవలు అందించిన పంచాయితీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న వెంకటరాముడు, ఓంకారం క్షేత్రం ఆలయ అధికారిగా పనిచేస్తున్న నాగప్రసాద్‌లే సాక్ష్యం ఈమేరకు సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. వారిని బండిఆత్మకూరు మండల, గ్రామస్థాయి అధికారులు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, జనవరి 26, ప్రభాతవార్తః** గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అయా నిరాహకులు ఘనంగా నిర్వహించుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగమణి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ డి వెంకటేశ్వర్‌రావు, నగర పంచాయితీ నందు చైర్మన్ చలంరెడ్డి, ఎంపీడీవో కార్యాలంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డితో పాటు మాజీ సైనికులు కోట దగ్గర జాతీయ పతకాన్ని ఎగురవేయడం జరిగింది. అలాగే తహశీల్దార్ నాగమణితో పోలీస్‌శాఖ స్పెషల్ బ్రాంచి హెడ్‌కానిస్టేబుల్ సూర్యనారయణ, కానిస్టేబుల్ మాదవ్‌కృష్ణ, విద్యుత్ ఏడీ మధుసూధన్‌రెడ్డి కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకోవడం పట్ల అయా శాఖల అధికారులు, సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు. అయా కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, డిప్యూటి తహశీల్దార్ మారుతి, ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్, టిడిపి పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తుంది

**మద్దికెర, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో నూతనంగా ఎంపికైన మండల ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీనివాసులకు సన్మాన సభను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పురుషోత్తంచౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త కష్టాన్ని గుర్తించేందుకు ఎప్పుడూ ముందుంటుందన్నారు. కుల, మత, లింగబేధం లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేలు శ్యాంబాబు ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాసరి చంద్ర, పారా విటోప, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా.. 77వ.. గణతంత్ర దినోత్సవ.. వేడుకలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈసందర్భంగా వివిధ విభాగాల ప్లాటూన్లు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఉప్పర వేల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్‌కుమార్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు నరహరి విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లాస్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశమందించారు. 2025 రబీ సీజన్‌లో సాధారణంగా సాగుచేయాల్సిన 1 లక్షా 73 వేల హెక్టార్లకు గాను రైతులు ఇప్పటి వరకు లక్షా 76 వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగుచేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,06,052 మంది రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.280 కోట్లను జమచేసినట్లు తెలిపారు. 2025 రబీ సీజన్‌లో బ్యాంకుల ద్వారా 1,25,650 మంది రైతులకు రూ.1,920 కోట్ల మేర పంట రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిసేత ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచగలిగామన్నారు. జిల్లాలో 48,250 హెక్టార్లలో ఉద్యానపంటలు సాగుచేస్తు 14.27 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నామని ఈఏడాది అదనంగా 9 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగు విస్తరిస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి గత ఖరీఫ్‌లో 5,98,779 ఎకరాలకు సాగునీరు అందించగా ఈ రబీ సీజన్‌లో 1,92,263 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి సరఫరా కోసం రూ.110 కోట్లతో చేపట్టిన 420 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలో 3,14,118 మంది విద్యార్థుల తల్లుల సంరక్షకుల బ్యాంకు ఖాతాల్లో లబ్దిని జమచేసినట్లు తెలిపారు. పరిశ్రమల ద్వారా రూ.259 కోట్ల పెట్టుబడితో 3,870 సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి 17,601 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ స్టాళ్ళను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డిఆర్వో, తదితర జిల్లా అధికారులు సందర్శించారు. స్టాళ్ళల్లో జిల్లా ఉద్యానశాఖకు మొదటి బహుమతి, డిఆర్‌డిఏకు రెండవ బహుమతి, మెప్మాకు మూడవ బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో నంద్యాల మున్సిపాలిటి మొదటి బహుమతి, శ్రీశైలం దేవస్థానానికి రెండవ బహుమతి, రోడ్డు రవాణాశాఖకు మూడవ బహుమతి లభించగా ఆర్‌డబ్ల్యుఎస్, పీఓఐటిడిఏశాఖలు కన్సోలేషన్ బహుమతులు పొందాయి.

## జిల్లాలో అభివృద్ధి.. సంక్షేమ ప్రగతి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి జిల్లా అభివృద్ధిపై వివరాత్మకు సందేశం అందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు జిడిడిపి రూ.61,746 కోట్లకు, తలసరి ఆదాయం రూ.2,24,628కు లక్ష్యాలను నిర్దేశించి, వాటి సాధనకు విస్తృత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ 2024 ఏప్రిల్ నుంచి పింఛన్ మొత్తాలను పెంచారు. వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు పింఛన్ అందిస్తున్నారు. వికలాంగులకు రూ.6 వేల వరకు, పక్షవాతం, మస్కులర్ డిస్క్ వ్యాధిగ్రస్తులకు రూ.15 వేల వరకు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, సివియర్ హీమోఫీలియా, బోదకాలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేల పింఛన్ అందజేస్తున్నారు. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను నోడ్‌గా గుర్తించి 9,936.18 ఎకరాల భూమి సేకరించారు. ఇప్పటివరకు 869.30 ఎకరాలను పరిశ్రమలకు కేటాయించి, రూ.12,497.64 కోట్ల పెట్టుబడితో 10 పరిశ్రమలు ఏర్పాటవుతూ 10,692 మందికి ఉపాధి కల్పించనున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్-2025లో రూ.97,376 కోట్ల పెట్టుబడులతో 36 ప్రతిపాదనలు వచ్చి, 27,848 మందికి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. జగ్జీవన్ జ్యోతి పథకం కింద వివిధ వర్గాలకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద జిల్లాలో 92,984 మంది నమోదు చేసుకోగా, 1,822 మందికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు పూర్తయ్యాయి. 23,077 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసే పనులు పురోగతిలో ఉన్నాయి.

## గణతంత్ర వేడుకల్లో..నిర్లక్ష్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దేశం మొత్తం జరుపుకునే గణతంత్ర వేడుకలు కర్నూలు జిల్లాలోనూ ఘనంగా జరిపారు. జిల్లా యంత్రాంగం ఏమాత్రం రాజీ లేకుండా ఏర్పాట్లు చేశారు. చిన్నా పెద్ద ఎంతో సంతోషంగా కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. కలెక్టర్ డాక్టర్ ఏ సిరి జండా ఆవిష్కరణ మొదలు స్పీచ్ వరకు చాలా బాగా జరిగింది. తర్వాత శకటాలను రొటీన్ గా నడిపించారు. ఆ తర్వాత సాంస్కృతి కార్యక్రమాలు ధూమ్ ధామ్ గా అలరించాయి. ఇక్కడే ఓ తప్పిదం.. కాదు కాదు అధికారుల నిర్లక్ష్యం.. దాంతో అక్కడికి వచ్చిన ప్రజలు బహిరంగంగా విమర్శించ సాగారు. సాంస్కృతిక కార్యక్రమాలలో కర్నూలు నగరంలోని బీ కాంప్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో కార్యక్రమానికి బ్యాక్ గ్రౌండ్ గా ఓ భారీ అంటే 20..30 సైజు జాతీయ పతాకాన్ని పెట్టుకున్నారు. అదేవిధంగా చిన్న జాతీయ జెండాలతో విద్యార్థులు నృత్యాలు చేశారు. అయితే బ్యాక్ గ్రౌండ్ గా పెట్టుకున్న భారీ జాతీయ జెండా మధ్యలో అశోక చక్రం అవసరం లేదనుకున్నారో.. ఏమో తెలియదు కానీ... అంత పెద్ద జెండాలో అశోక చక్రం లేకుండా పెట్టడంతో అది కాస్త రాజకీయ పార్టీ జెండాగా కనిపించ సాగింది. ప్రపంచంలో ఎన్నో దేశాలకు మరియు కొన్ని రాజకీయ పార్టీలకు మన జెండాలోని రంగులే ఉంటాయి. అయితే ఆ రంగులు తీరుతెన్నులు వేరుగా ఉంటాయి. ముఖ్యంగా అందులో అశోక చక్రం ఉండడమే మన జెండా ప్రత్యేకత. అలాంటి అశోక చక్రం అవసరం లేకుండా జెండాను ప్రదర్శించి జాతి పరువు తీశారు. కొందరు సీనియర్ సిటిజన్స్ బహిరంగంగా దుమ్మెత్తి పోశారు. యువకులు వారి స్థానిక పరిభాషలో విద్యాశాఖ నిర్లక్ష్యంపై విమర్శలు గుప్పించారు. కృష్ణగిరి కేజీబీవీ పాఠశాల సాంస్కృతిక కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు పెద్ద జండాలు ఇచ్చారు. ఒక జెండాలో అశోక చక్రం ఉంది. మరో జెండాలో అశోక చక్రం లేదు. ఈ విషయాన్ని స్థానికులతో పాటు కొందరు ఇతర ప్రభుత్వ విభాగాల అధికారుల సైతం గుర్తించారు. ఎవరికివారు గప్ చుప్ గా ఉండిపోయారు. కొందరు మాత్రం ఇలాంటి నిర్లక్ష్యాన్ని కచ్చితంగా నిలదీయాలని అన్నారు. ఈ నిర్లక్ష్యాన్ని ఒకసారి తో వదిలేస్తే పదేపదే జరుగుతుందని అక్కడివారు చర్చించుకున్నారు. అశోక చక్రం ఉండాలనే విషయంను విస్మరించిన క్రిష్ణగిరి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ , అక్కడి పీఈటీలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా విషయంలో జరిగిన తప్పిదంతో కార్యక్రమంలో చాలామంది నిరుత్సాహపడ్డారు. అక్కడ జరిగిన పొరపాటు అలా ఉండగా.. అదే క్రిష్ణగిరి కేజీబీవీ పాఠశాలకు ఉన్నతాధికారులు అవార్డు ఇచ్చారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఈ కార్యక్రమాలు సాక్షాత్తు జిల్లా విద్యాశాఖ అధికారి కనుసన్నలలో జరిగాయి. అదే గ్రౌండ్లో అక్కడే ఉంటూ ఆయన నిర్వహించారు. అంతటి పొరపాటును ఆయన కానీ.. జాతీయ జెండా గురించి ప్రత్యేకంగా చదువుకున్న పీఈటీలు కానీ.. ఎవరు గుర్తించలేదు. ప్రజల్లో మాత్రం విమర్శలు బాగా వినిపించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అయిపోయాక ఇదే విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకొచ్చినప్పటికీ.. కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. ఇది సర్వసాధారణమే అనే రీతిలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా జరిగిన పొరపాటును గుర్తించని ఉన్నతాధికారులు ఆ కార్యక్రమానికి అవార్డు ఇచ్చి వారు కూడా అభాసు పాలయ్యారు. ఏది ఏమైనా ఘనంగా జరిగిన గణతంత్ర వేడుకలు విమర్శలమయమయ్యాయి. నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు స్పందించి.. గణతంత్ర వేడుకల గౌరవాన్ని నిలబెడతారా.. లేక విద్యాశాఖ అధికారి స్పందన లాగా.. టేక్ ఇట్ ఈజీ అంటారా...

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము

**బనగానపల్లె, జనవరి 26, ప్రభాతవార్త :** 77వ గణతంత్ర దినోత్సవమును బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగ పాఠశాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో, రాజకీయ పార్టీల కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ప్రతిమ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు, గ్రామీణ తాగునీటి శాఖ కార్యాలయ ఆవరణలో డి ఈ మధుసూదన్, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయ ఆవరణలో డి ఈ, నాగ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురావేయగా, పట్టణంలోని కొండపేట పాఠశాలలో పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. జెండాను ఎగురవేసిన రాజకీయ నాయకులు బిజెపి కార్యాలయ ఆవరణలో బిజెపి మాజీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సిపిఐ కార్యాలయ ఆవరణలో సుబ్బారెడ్డి మండల కార్యదర్శి శివయ్య జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

## మీరిచ్చిన రక్తం మరోకరికి ప్రాణవాయువు



**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్తప్రతినిధి** దేశానికి పూర్తి స్వాతంత్రము ఇచ్చిన రోజు జాతీయ పండుగ అయిన గణతంత్ర దినోత్సవము రోజున గుర్తుంగా రక్తదానము చేసిన ప్రతి ఒక్కరిని అబినవందిస్తు మీర్చిన రక్తం మరోకరికి ప్రాణవాయువుగా మారుతుందని నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ,ఐయంఏ క్లబ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టరు రవికృష్ణ అన్నారు. గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని నంద్యాలో దివ్యాంగుల కార్యాలయ అవరణములో డాక్టరు రవికృష్ణ ముద్వెనెల జెండాను అవిస్కరించారు. ఈసందర్భముగా 40 మంది రక్తదానము చేశారు. శ్రీనివాసనగరులోని వందేమార్ట్ (విమార్ట్) అద్వర్యంలో నిర్వాహకుడు



చంద్రశేఖరురెడ్డి మల్లికార్జునరెడ్డి రాఘవేంద్రరెడ్డి నిర్వమణంలో విజాయా బ్లడ్ బ్యాంక్ సహకారముతో రక్తదానము చేశారు ఈ శిబిరాన్ని డాక్టరు రవికృష్ణ లాంచనంగా ప్రారంబించగా 40 మంది యువకులు రక్తదానము చేశారు. అనంతరము వారి ప్రశంశా పత్రాలను అందించారు.ఈకార్యక్రమంలో ఇంకా భరత్‌కుమారరెడ్డి గణేష్‌రెడ్డి ఎల్లారెడ్డి, విజయాబ్లడ్ బ్యాంకు నిర్వహకుడు రహతుల్లా రక్తదాన నిర్వహకులు దాదా నజీర్,సద్దాం, వందేమార్ట్ట సిబ్బంది పాల్గొన్నారు.

# పగిడ్యాల మండలంలో ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు



**పగిడ్యాల, జనవరి 26, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ చిత్రపటాలకు ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొగ్గుల దామోదరెడ్డి, సత్యంరెడ్డి, సర్పంచ్ శేషన్న, ఏపిఓ మద్దిలేటి, ఎఓ నాగేంద్రకుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివరాముడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్, సూపరింటెండెంట్ మధు, ఆర్ఐ రంగారెడ్డి, విఆర్ఓలు, విఆర్ఏలు కార్యాలయసిబ్బందిపాల్గొన్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 వై.మురళీమోహన్ రెడ్డి, పగిడ్యాలగ్రామ సచివాలయ ం-1 లో పంచాయతీ కార్యదర్శి దాసరి సత్యమ్మ మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్, వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్యా అధ్యక్షురాలు నిర్మలమ్మ నరసమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. కస్తూర్బా బాలికల విశ్వవిద్యాలయం లో ప్రిన్సిపాల్ ఉష, పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధన రావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ శేషన్న, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, పేరెన్స్ కమిటీ చైర్మెన్ అంకిరాపల్లె నాగరత్నం, మాజీ కమిటీ చైర్మెన్ పల్లె సత్యనారాయణరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, వెంకట్రామిరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, మద్దిలేటిరెడ్డి, భూషిరెడ్డి, టి.పీతాంబ రెడ్డి, శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, నాగమధు నాయుడు, పిడి సుధాకర్, పెరుమాల మోహన్ దాసు, శంషూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులు యశ్వంత్‌కుమార్, గంగాధర్, శ్రీనివాసులు, హరి ప్రసాద్‌లకు నందికొట్కూరు సాయిరాం కళాశాల యాజమాన్యం సుధాకరెడ్డి అందజేసిన పతకాలను జెడ్పీటిసి, సర్పంచ్‌ల చేతులమీదుగా హెచ్ఎం అందజేశారు. సుమతి భారతమాత పాత్ర అందరిని ఆకట్టుకుంది. బీరవోలు ఎంపిపిఎస్‌లో హెచ్ఎం వేదవ్యాసులు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, పేరెన్స్ కమిటీ చైర్మెన్ వెంకటేశ్వర్లు, అడ్డాకుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎపి.మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ మల్లికార్జున, సాంఘీకసంక్షేమ ఎస్సీ బాలుర సంక్షేమ వసతిగృహంలో వసతిగృహం సంక్షేమ అధికారి విజయబాబు, పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ జాతీయపతాకాన్ని అవిష్కరించారు సిహెచ్ఓ, పిహెచ్ఎన్, సూపర్‌వైజర్ సిబ్బంది పాల్గొన్నారు. ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.నరేంద్ర, ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమ్మ ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి, ముఖ్య అతిధిగా మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి పాల్గొని గణతంత్ర దినోత్సవం ప్రత్యేకతన గురించి వివరించారు. పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద నాగన్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సువర్ణమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ పిట్టల శేషమ్మ, విద్యాకమిటీ చైర్మెన్ మిద్దె బాబు పాల్గొన్నారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, జెడ్పీపాఠశాలలో ఆయా హెచ్ఎంలు, గ్రామ సచివాలయాలలో సచివాలయ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాలి



**ఆదోని, జనవరి 26, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసు కోరావాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు మారుతి నాయుడు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదోని పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ మరియు నెహ్రూ మెమో రియల్ స్కూల్ దొడ్డనగిరి గ్రామంలో పట్టణంలోని రామాజీల్ రోడ్డు లోగల భాష్యం స్కూళ్లలోని నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో యువ నాయకుడు మారుతి నాయుడు పాల్గొన్నారు. అనంతరం రిపబ్లిక్ డే ని పురస్కరించుకొని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు 3వేల ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకట్ చౌదరి. ఆదోని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప. 26వ వార్డు ఇన్చార్జి వెంకన్నపేట మల్లికార్జున. దొడ్డన గారు సర్పంచ్ పార్వతమ్మ. టిడిపి మండల అధ్యక్షుడు శివప్ప. వీరేంద్ర వినయ్ ఉమేష్ఓ పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితులను తప్పించాలని చూస్తున్న పోలీసులు

**: ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టిన ప్రజా సంఘాలు : బాధిత తల్లిదండ్రులపై పెరిగిన రాజకీయ ఒత్తిళ్లు : రాజీ కావాలని ప్రయత్నం చేస్తున్న పోలీసులు : పోక్స్ కేసు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్న కోడుమూరు సి ఐ, గూడూరు ఎస్ ఐ.**



**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు కలెక్టర్ కార్యాలయం గాంధీ ముందు ఫోక్సో కేసు బాధిత కుటుంబ సభ్యులు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగినది. కర్నూలు జిల్లా, గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన 15 సంవత్సరాల వయసు కలిగిన కురువ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక ను బోయ సామాజిక వర్గానికి చెందిన బోయ హరికృష్ణ మరియు అతని స్నేహితులు బోయ తిరుమలేష్, బోయ లక్ష్మన్న, బోయ శివ, బోయ జయపాల్ అలియాస్ పవన్ ల సహకారం తో ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అన్నవరం దేవస్థానం నందు వివాహం చేసుకొని శరీరకంగా మానసికంగా వేదనకు గురి చేయడం జరిగినది. ఇదే విషయంపై గూడూరు పోలీస్ స్టేషన్ నందు 18.01.2026న క్రైమ్ నెంబర్ 7/2026 మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగినది, బోయ హరికృష్ణ స్నేహితుల ద్వారా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు 2001 2026న గూడూరు పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది, విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు ఫోక్సో కేసు నమోదు చేయాలని అడగగా రాజీ ప్రయత్నాలు చేశారు, చివరగా 21.01 .2026 న ఫోక్సో కేసుగా మార్చడం జరిగినది, ఈ కేసులో బోయ హరికృష్ణను మరియు అతని స్నేహితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు బోయ హరి కృష్ణ ను మాత్రమే రిమాండ్ కి పంపడం జరిగినది, కేసు రిజిస్టర్ అయి దాదాపు 6 రోజులు అయినా మిలిగిన నలుగురి ని పోలీస్ స్టేషన్ లో విచారణ పేరుతో పంచాయతీ లు చేస్తూ, పోక్సో కేసును నిర్వీర్యం చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, నిందితులను కాపాడుతున్న కోడుమూరు సిఐ గూడూరు ఎస్ఐ లను వెంటనే సస్పెండ్ చేయాలని, నిందితులను వెంటనే రిమాండ్ కి పంపాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మదాసి కురువ, మదారి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, మహిళ అభ్యుదయ సమైక్య రోజా రమణి, అడ్వకేట్ వంశీకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు సిరిగిరి ప్రసాదు, ఈదన్న, దాసు భరత్ కుమార్, జయప్రకాశ్ రాము, నగేష్, మధు, గిరి అయ్యప్ప, బజారి, మల్లయ్య, మల్లెం దొడ్డప్ప పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐజీని కలిసిన కుర్ని కార్పొరేషన్ చైర్మన్



**ఎమ్మిగనూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణను ఎమ్మిగనూరుకు చెందిన రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, ఎమ్మిగనూరు చేనేత నాయకులు బుగిడే నాగరాజులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఆర్కే రవికృష్ణగారు ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్పీగా సమయంలో ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామాన్ని దత్తత తీసుకున్న విషయాలను గ్రామ్నాలో శాంతి సమస్యలను అడిగారు. చేనేత నాయకులు మినప్ప, బుగిడే నాగరాజులు మాట్లాడుతూ కోటేకల్ తో పాటు అన్ని గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయినీ ఐజీతో పంచుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హాలహర్వి, జనవరి 26, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఈశ్వరరావు, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం హుసేని, చింతకుంట సొసైటీలో చైర్మన్ ప్రకాష్, ఆసుపత్రిలో వైద్యాధికారి మసూద్ వలి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జిలానీబాషాలు, జెండా ఎగురవ వేశారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారు తెలిపారు.

## ఈ కార్యాలయానికి జెండావిష్కరణచేసే అనవాయితీ లేదా ?



**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త:** అధికారులకు కాసులు కురిపించే ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణశాఖ కార్యాలయానికి దేశానికి స్వాతంత్రం వచ్చిన ఆగష్టు 15, కాని రిపబ్లిక్‌డే కు కాని తమ కార్యాలయంలో ఏనాడు జెండా విష్కరణ చేసే అనవాయితీ లేనట్లుగా వారు బుజువు చేస్తున్నారు. సోమవారం దేశమంత అన్నిప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు జరుపుకుంటు సంభరాలుచేస్తుంటే వీరు మాత్రం కార్యాలయానికి తాళంవేసి సెలవుసంభరాలు చేసుకోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

## జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు..

**: ఎంఈఓ -1, ఏఈ పిఆర్, ఎపిఎంలను అభినందించిన పగిడ్యాల మండలస్థాయి అధికారులు**



**పగిడ్యాల, జనవరి 26, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలో ఏకైక ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా పగిడ్యాల మండల విద్యాశాఖాధికారి-1, పి.సుభాన్ ఎంపికయ్యారు. అదేవిధంగా ఏఈ పిఆర్ జావీద్, ఎపిఎం కళావతి ఎంపికయ్యారు. వీరి సేవలను సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కార పత్రాలను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నంద్యాలలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్‌కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఎస్పీ సునీల్ సోహన్ చేతులమీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మండల విద్యాశాఖాధికారి-1, పి.సుభాన్, ఎఈ పిఆర్ జావీద్, ఎపిఎం కళావతిలను మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, ఆయా కార్యాలయ సిబ్బంది అభినందించారు.





## ఘనంగా రిపబ్లిక్ వేడుకలు



**క్రిష్ణగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యలయాల్లో రిపబ్లిక్ వేడుకలు సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్బంగారం గురంగుల కాగితాలతో అలంకరించారు. ప్రభుత్వ పాఠశాలల యందు జెండాను ఎగుర వేశారు. ఆనాటి సమరయోదుల మూలంగా మనం స్వేఛ్ఛా వాయువులను పీల్చుఉంటున్నాం వారి చేసిన అమర త్యాగాల మూలంగా స్వాతంత్ర్యం సిద్ధించిదన్నారు. తహసీల్దార్ కార్యలయంలో ఇన్‌చార్జ్ త హసీల్దార్ రాజేశు, మండల కార్యలయం నందు యం.పి.డి.ఓ మెహన్‌కుమార్, పోలీసుస్టేష న్‌నందు యస్.ఐ క్రిష్ణమూర్తి, ఉపాది కార్యలయం నందు ఏ.పి.ఓ నాగసులోచన, కస్తూరిభా పాఠశాల నందు ప్రిన్సిపాల్ చైతన్యస్రవంతి, అన్ని ప్రభుత్వ పాఠశాలలో అధికారులు, ఉపాద్యాయులు జెండాను ఎగురవేశారు. పిల్లలకు, విధ్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 26, ప్రభాతవార్త:** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, ప్రైవేట్ కళాలలు, పాఠశాలలో ఘంగా నిర్వహించారు. సోమవారం రిపబ్లిక్ డే సంధర్బంగా రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి.శ్రీనువాసులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్రమణ్యంశర క, మున్సిపాల్టీలో చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు నందు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడిఏ గిరీష్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ మంగవళ్ళి, పోలీసు స్టేషన్ నందు సి.ఐ.లు, సుబ్రమణ్యం, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, స్తానిక ఎక్సైజ్ స్టేషన్‌లో అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు సురేష్‌బాబు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, శ్రీనవనంది హైస్కూల్ నందు చైర్మన్ బి.శ్రీధర్, స్కాలర్స్ పాఠశాల నందు కరస్పాండెట్, చైర్మన్ కాళ్ళూరి లక్ష్మి, కాళ్ళూరి శివప్రసాద్, బసిరెడ్డి డిగ్రీ కళాశాల నందుకు కరస్పాండెట్, డైరెక్టర్లు, వివిధ కార్యాలయాలలో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 26, ప్రభాతవార్త:** పట్టణంలోని పటేల్ కూడలిలో నంద్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు మానపాటి శ్రీనివాస గౌడ ఆధ్వర్యంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించారు. సోమవారం పార్టీ నాయకులు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా విష్కరణ చేశారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఓ.బి.సి. మోర్చా జిల్లాఉపాధ్యక్షులు రమణమహర్షి, కిసాన్ మోర్చా జిల్లాఉపాధ్యక్షులు శివారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, జూపాడుబంగ్లా మండల బిజెపిఅధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలసదనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పత్తికొండ, జవవరి 26, ప్రభాతవార్త:** స్తానిక బాల సదనం కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మేనేజర్ వసుందర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రిపబ్లిక్ డే సంధకర్బంగా కార్యాలయం ఆవరణంలో ఆకట్టుకునేలో రంగవల్లులు తీర్చిదిద్దారు. మేనేజరర్ జెండావిష కరణ చేశారు. విద్యార్థులు స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన ఘాన్సీ లక్ష్మిబాయి, సుభాస్ చంద్రబోస్, డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్,. వేషధారణలతో ఆకట్టుకున్నారు. దీని ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సంభాషణ నైపుణ్యాలు పెంపొందుతాయని ఆమె తెలిపారు. చిన్నారులు దేశభక్తి గేయాలు, నృత్యాలు, చేశారు. బాలసదనం సిబ్బంది మేరీ, నాగేశ్వరమ్మ, హనుమంతమ్మ, సునీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## హాలహర్వి ఎంపీడీఓకు ఉత్తమ అవార్డు



**హాలహర్వి, జనవరి 26, ప్రభాతవార్త ;** హాలహర్వి ఎంపీడీఓ వరలక్ష్మీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎంపీడీఓ వరలక్ష్మీ విధుల పట్ల అంకితభావం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా ఎంతో కృషి చేశారు. ఆమె సేవలను గుర్తించి జిల్లా అధికారులు ఉత్తమ ఎంపీడీఓగా ఎంపిక చేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిరి చేతులమీదుగా హాలహర్వి ఎంపీడీఓ వరలక్ష్మి ఉత్తమ అవార్డు అందుకున్నారు. హాలహర్వి ఎంపీడీఓ వరలక్ష్మికి ఉత్తమ అవార్డు రావడంతో తోటి అధికారులు, కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## సమానత్వ భావనే రాజ్యాంగం ఔనత్యం..

**: కోసిగిలో ఘనంగా గణతంత్ర దినోత్సవాలు..**



**కోసిగి, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత గణతంత్రం ఎంతో ఘనమైనదని మండల ఇంచార్జీ మురళీ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కోసిగిలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.. వాడవాడల్లో జాతీయ పతాకం ఎగర వేసారు.. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి అలాగే పూజ్య బాపూజి మహాత్మగాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేసారు.. ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, మేజరు గ్రామ పంచాయతీలో సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం.పరిమళదేవి, వెలుగు కార్యాలయంలో సత్యమ్మ,, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎంల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జెండావిష్కారణకు వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.. ఈ వేడుకల్లో తెదేపా నాయకులు, వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

**- బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి**



**మంత్రాలయం, జనవరి26, ప్రభాతవార్త;** మండలంలోని మాలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గోపి మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు సుభాష్‌చంద్ర మాదిగ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాలపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్య అతిథులుగా మానవ హక్కుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు చంద్రకళ, పులికుంట్ల గోపీ మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిలు సుభాష్‌చంద్ర మాదిగ, ఎంఎస్‌పీ కర్నూలు జిల్లా, మాలపల్లి గ్రామ సర్పంచ్ సీతారామిరెడ్డి, మాలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈరన్న, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మాదిగ, మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి ముగతి ప్రతాప్‌కుమార్ మాదిగ, సల్మాన్‌రాజు మాదిగ, జయన్న మాదిగ, ఆనంద్ మాదిగ, శంకరప్ప మాదిగ, సామేల్ మాదిగ, యువరాజు మాదిగ, జగన్నాథ్ మాదిగ, ఎంసీ గిద్దయ్య మాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**కోడుమూరు, జనవరి 26, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, వాణిజ్య, జూనియర్ కళాలల్లో జాతీయ పండుగ వేడుకలను ఊరు వాడ మమేకమై మువ్వెన్నెల పతాకాలను కన్నుల పండువులా ఎగుర వేశారు. ఆయా పాఠశాలల్లో గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో అలరించాయి. స్థానిక గ్రామ పంచాయతీ, పోలీస్‌స్టేషన్, ఇరిగేషన్, మండల పరిషత్, మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశాంసా పత్రాలు : గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జిల్లాల్లో ఆయా ప్రభుత్వ శాఖలల్లో పనిచేసే అధికారులకు ఉత్తమ ప్రశాంసా పత్రాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో అందజేసిన విషయం విదితమే. ఇందులో భాగంగా స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సినియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సురేష్‌కు జిల్లా కలెక్టర్ అందించిన ఉత్తమ ప్రశాంసా పత్రాన్ని అందుకన్నారు. అదే విధంగా కోడుమూరు ఎస్.ఐగా పనిచేస్తున్న డి.వై స్వామికి కూడా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోనెగండ్ల, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ టి.నసురుద్దీన్, ఎంపీడీవో మణిమంజరి జెండాను ఎగుర వేశారు. పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ పి.హైమావతి, అడ్వకేట్స్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, తహశీల్దార్ కార్యాలయం దగ్గర డిప్యూటీ తహశీల్దార్ రఘువీర, పోలీస్‌స్టేషన్ దగ్గర సీఐ చంద్రబాబు, ఎంఈవో కార్యాలయం దగ్గర ఎంఈవో రామాంజినేయులు, గోనెగండ్ల ఉన్నత పాఠశాల దగ్గర హెచ్ఎం నాగభూషణం జెండాను ఎగుర వేశారు గోనెగండ్ల సంతమార్కెట్ నందు ఉన్న గాంధీజీ విగ్రహానికి అధికారులు పూలమాల వేశారు. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్.రంగరవళి, గాజుల దిన్నె ప్రాజెక్టు మోడల్ స్కూల్ దగ్గర షహీన పర్వీన్, కేజీబీవీలో నందు ఎస్‌వో విద్యవతి, శ్రీరామ పాఠశాలలో ప్రాధానోపాధ్యాయులు సుబ్రమణేశ్వరరావు, జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల సచివాలయలలో సచివాలయ ఉద్యోగులు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సుబాన్, అనిల్‌కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**-:పెద్దమరివీడులో :-** పెద్ద మరివీడు గ్రామంలోని ఉన్నతపాఠశాలలో గత ఏడాది పదవ తరగతిలో 550 మార్కులు సాధించిన విద్యార్థినికి రూ.10000లను, విద్యార్థులకు ఐడీ కార్డులు, జామెట్రి బాక్స్‌లను సీఐ చంద్రబాబు విద్యార్థులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ నరసన్న, మాజీ సర్పంచ్ దస్తగిరి విద్యాకమిటీ ఛైర్మన్ సహాకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టారు.

## వైసీపీ సచివాలయాల, అనుబంధ సంఘాల కమిటీలు



**బనగానపల్లె, జనవరి 26, ప్రభాతవార్త :** వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం సచివాలయాల కమిటీ, అనుబంధ సంఘాల కమిటీ లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో పట్టణ సచివాలయాల కమిటీల సమావేశాన్ని పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహీద్ హుస్సేన్, జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డిలు నిర్వహించారు. నూతన సచివాలయాల కమిటీ, అనుబంధ సంఘాల కమిటీ లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఐదు సచివాలయాల కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలు ఏర్పాటుచేసి పార్టీ బలోపేతం కోసం సచివాలయ అనుబంధ సంఘాలు పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ నాయకులు, అంబటి రవికుమార్ రెడ్డి సుదర్శన్ రెడ్డి పత్తి రాముడు సూర కిషోర్, నీలి శ్రీనివాసులు, కే.సురేష్‌బాబు, పూజారి శ్రీనివాసులు బూత్‌కమిటీ కన్వీనర్లు, సభ్యులు, పట్టణ అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## హొళగుందలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హొళగుంద, జనవరి 26, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన హొళగుందతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఘనగా నిర్వహించారు. మండలకేంద్రమైన హొళగుందలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.రాజశేఖర్‌గౌడ్ సచివాలయ సిబ్బందితో కలిసి గణతంత్ర దిఓత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక సుమోరియ డిగ్రీ కళాశాల, తనూజ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వీరకుమార్‌రెడ్డి, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కబీర్‌సాబ్, యూనిస్‌బాషా, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 కబీర్‌సాబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రవీణ, ప్రభుత్వ ఆసుపత్రిలో సీహెచ్ఓ చంద్రశేఖర్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఓ, ప్రైవేట్ యూపీ పాఠశాలలైన నేతాజీ, బాపూజీ, మదర్ థెరిస్సా, రాయల్ రిఫా, రివా తదితర పాఠశాలల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా నిర్వాహకులు, అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి రిపబ్లిక్ డే విశిష్టతను గురించి తెలియజేశారు. అలాగే ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌లు ద్వారకానాతాచారి, టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, దిడ్డి వెంకటేష్, ఎర్రిస్వామి, గిరి, వలీ, కూటమి నాయకులు బీజేపీ ప్రసాద్, చిదానంద, మొయిన్, జనసేన నాయకులు అశోక్, వెంకటేష్, వీరేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ తహసీల్దార్‌గా గుండాల నాయక్



**మద్దికెర, జనవరి 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకుచెందిన తహసీల్దార్ గుండాల నాయక్ కలెక్టర్ సిరి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అధికారి అవార్డును సోమవారం కలెక్టరేట్‌లో అందుకున్నారు. రెవెన్యూకి సంబంధించిన సేవలును ప్రజలకు ఉత్తమంగా అందించినందుకు ప్రశంసాపత్రం పొందారు. రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తహసీల్దార్‌కు తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో రూ.25 లక్షల పనులు



**గడివేముల, జనవరి 26, ప్రభాతవార్త;** మండలంలోని గ్రంధివేముల గ్రాంలో సీసీ రోడ్లు మంజూరైనట్లు పంట దిలీప్‌కుమార్ తెలిపారు. బూజనూరు, గ్రంధివేముల గ్రామాల్లో గత ఆరునెలల క్రితం గ్రామంలోపర్యటించిన ఆయన ఎక్కడెక్కడ సీసీ రోడ్లు అవసరమో వాటన్నింటినీ ప్రభుత్వానికి ప్రతిపాదించి కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సహకారంతో మంజూరు చేయించారు. ఆయన మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించి బూజనూరు, గ్రంధివేముల గ్రామంలో ప్రతి సందులో సీసీ రోడ్లు ఉండేటట్లు చేస్తామని చెప్పారు. పీఆర్ ఏఈ భాస్కర్, పంట రామచంద్రారెడ్డి, ఎస్వీ రామ్మోహన్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మల్లికార్జున పాల్గొన్నారు.

## ఉన్నత చదువుతోనే అభివృద్ధి

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**



**దేవనకొండ, జనవరి 26, ప్రభాతవార్త;** విద్యార్థులు ఉన్నతంగా చదువుకున్నప్పుడే అభివృద్ధి చెందుతారని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. మండలకేంద్రమైన దేవనకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆలూరుటీడీపీ ఇన్‌చార్జి పాల్గొన్నారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలోని సమస్యలు, ఉపాధ్యాయుడు నజీర్ ఆమె దృష్టికి తీసుకురాగా, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో అధికారులు, హెచ్ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుదర్శనం, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ వేణుగోపాల్, కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సునీత, వ్యవసాయ సహకార సొసైటీలో సింగిల్‌విండో చైర్మన్ రాజశేఖర్, ఎఫ్ఆర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రఘునాథ్, వ్యవసాయ కార్యాలయంలో ఎంఈఓ రంగన్న జాతీయ జెండాను ఎగురవేశారు. దేవనకొండ జెడ్పీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రంగడు, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, మల్లికార్జునగౌడ్, శాంతికుమార్, ఆకుల వీరేష్, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రాముడు



**దేవనకొండ, జనవరి 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాముడు సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చేతులమీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. మూడోసారి ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల ఆయా పంచాయతీల సర్పంచులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# శ్రీశైలం ఇంజనీరింగుశాఖపై.. అవినీతి నిరోధకశాఖ కన్ను..!?

**శ్రీశైలం ఇంజనీరింగుశాఖపై అవినీతి నిరోధకశాఖ ఓ కన్ను వేసినట్లు విశ్వసనీయ సమాచారం.క్షేత్రంలో పెద్ద చేపను వలపన్ని పట్టేందుకు కాపు వేసినట్లు గుసగుసలు వినబడుచున్నాయి.శ్రీశైలం ఇంజనీరింగు విభాగంలో కోట్లాది రూపాయల పనులు సాగుతూనే ఉంటాయి.ఈ పనులు సాగే క్రమంలో పర్సేంటిజీ..? రూపంలో ఓ ఎత్తు అయితే బినామి..? గుత్తేదారులతో సంపాదనలు..? చెయించడం జరుగుతుందని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. ఇప్పటికే ఇంజనీరింగు పనులపై ఆరోపణలు, పిర్యాదులు అ శాఖకు లేఖలు ముట్టడంతో అదును చూసి వలపన్నేందుకు సన్నద్ధం అవుతున్నట్లు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ఆదాయంకు మించిన ఆరోపనలా..? అవినీతి అక్రమాలపై ఆరోపనలా..? మరి ఇంకైమైన ఉన్నాయా...? చిట్టా ఏమై ఉంటుందో అనే ప్రశ్నలకు సమాదానం తెలియాల్సిఉంది...**



: పెద్ద చేపను వలపన్నేందుకు కాపు...?

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి26, ప్రభాతవార్త**

ఇంజనీరింగుశాఖ పనులపై పలుమార్లు విజిలేన్స్ శాఖ దస్త్రలను తనీఖీలు చెసిన సంఘటనలు ఉన్నాయి. ఇంజనీరింగు విభాగంలో అవుట్ సోర్శింగు, కాంట్రాక్టు ఇంజనీర్లుతోనే దేవస్థానం కాలం వెల్లదీస్తుందని విమర్శలు లేకపోలేదు.కొందరు ఇంజనీర్ల అవినీతి అక్రమాలకు పాల్పడితే క్షేత్రపాలనాధికారి చర్యలకు ఉపక్రమించిన సంఘటనలు కూడా ఉన్నాయి.నిత్యం కొట్లది రూపాయాల పనులు నిర్వహించే చోట శాశ్వత ప్రాతిపధికన ఇంజనీర్లు మాటే లేకపోవడం గమనార్హం.అవినీతి అక్రమాలు ఏమైన జరిగితే చర్యలు తీసుకుంటూ తిరిగి మరల వారినే విధుల్లోకీ తీసుకోవడం పరిపాటిగా మారింది.గతంలో పనిచేసిన ఓ పాలనాధికారి ఇంజనీర్లు పనితీరును పసిగట్టి వారికి అప్పగించే విధుల్లో కనీసం అవగాహన కూడా లేదన్న వాస్తవంను వెల్లడిపరచిన సంఘటనలు కూడా ఉన్నాయి.కొందరు ఇంజనీర్లు పెద్ద సారు కన్నుసన్నల్లోనే విధులు నిర్వర్తిస్తూ సారు మాటే శాసనంలా గుత్తేదారుల బిల్లులు మమా అనిపిస్తుంటారని ఆరోపణలు కూడా ఉన్నాయి.ఎ ఇతర శాఖలనైన మమా అనిపించగలిగే సారు మాకుండగా డోకా ఎముందిలే అన్నంతగా పనులు చకచక సాగిపోతుంటాయంటారు మరి కొందరు ఇంజనీర్లు.చేసేది మల్లన్న దగ్గర విధులు ఎన్నాళ్లు ఈ టక్కుటమార,గజకర్ణ,గోకర్ణ విధ్యలు నడుస్తాయిలే అన్న సామేతలా వేచి చూడాల్సి ఉంది.

# సైనికుల త్యాగాల వల్లే ప్రజలు స్వేచ్ఛగా సురక్షితంగా జీవిస్తున్నారు

**- మాజీ సైనికుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అదృష్టం : మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** దేశంలోని సైనికుల త్యాగాల వల్ల ప్రజలు స్వేచ్చగా సురక్షితంగా జీవిస్తున్నారని రక్షణ కోసం సరిహద్దుల్లో వారు చేస్తున్న సేవలకు సెల్యూట్ కొట్టాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎక్స్‌సర్వీస్ మెన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన జాతీయ జెండాకు వందనం గావించి హాజరైన మాజీ సైనికులకు,



వారి కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సైనికుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వంగా అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో సేవలందిస్తున్న సైనికుల త్యాగాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా సురక్షితంగా జీవించగలుగుతున్నారన్నారు. మాజీ సైనికుల సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా కృషిచేస్తామని హామి ఇచ్చారు. అనంతరం నంద్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న వి.సుధాకర్ రెడ్డి

**ప్యాపిలి జనవరి 26, ప్రభాతవార్త :** మండల తాహాశిల్దార్ కార్యాలయంలో సీని యర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుధాకర్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డును అందుకున్నసీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుధాకర్ రెడ్డిని సిబ్బంది అభినందించారు.



## సీఎం క్షేమం కోసం కాలినడకన తిరుమలకి

**: సినీ నిర్మాత బండ్ల గణేష్**



**కర్నూలు హాస్పిటల్ జనవరి 25 ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టయినప్పుడు, ఆయన క్షేమంగా బయటకు వస్తే తిరుమలకు పాదయాత్ర చేస్తానని ప్రముఖ తెలుగు సినీ నిర్మాత మరియు నటుడు బండ్ల గణేష్ మొక్కుకున్నారు. వారి మొక్కు నెరవేనందున శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందున తన మొక్కును తీర్చుకునేందుకు బండ్ల గణేష్ తేది 19.న షాద్ నగర్ నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టిన సంధర్బంగా ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీమతి గుడిసె ఆది క్రిష్ణమ్మ , నంద్యాల జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి గౌరు చరితా రెడ్డి , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర ఉప్పర కార్పోరేషన్ డైరెక్టర్ ఎల్.వి.ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వహీద్, రాష్ట్ర బి.సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మహెష్ గౌడ్, నగర పార్టీ అధ్యక్షులు కొరకంచ రవి కుమార్ మొదలగు వారితో కలిసి మద్దతు తెలపడం జరిగింది.

## అప్పుల బాధతో రైతు మృతి.



**అవుకు జనవరి 26 ప్రభాతవార్త :** అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన ఓ రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేములపాడు గ్రామానికి చెందిన మిట్టమీది నాగరాజు (31) గత నాలుగేళ్ల నుంచి తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమితో పాటు మరో 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మొక్కజొన్న, వరి పంటలను సాగు చేశాడు. అయితే ఆశించిన దిగుబడి రాకపోవడంతో గ్రామస్తులు వద్ద తీసుకున్న అప్పును చెల్లించలేనని తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 22వ తేదీన తన పొలంలో గడ్డి మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల అక్కడి నుంచి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుని భార్య మిట్టమీది సుహాసిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మదన గోపాలుకు, పోలీస్ ఉత్తమ సేవా అవార్డు



**బనగానపల్లె నవంబర్ 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవంలో భాగంగా బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ పని చేస్తున్న ఎస్ మదన గోపాలకు సోమవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ మైదానంలో 77 వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ(ఐఏఎస్) చేతుల మీదుగా జిల్లా ఎస్పీ సునీల్ షరాన్(ఐపిఎస్) గారి సమక్షంలో ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కానిస్టేబుల్, క్రమశిక్షణ, అంకిత భావం, సమర్థవంతమైన పర్యవేక్షణకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈయనకు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, నందివర్గం ఎస్సై భూపాలుడు,సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, నందివర్గం పోలీసులు అభినందనలు తెలిపారు.

## భార్య మందలించిందని భర్త ఆత్మహత్య



**రుద్రవరం, జనవరి 26, ప్రభాతవార్తః** భార్య మందలించిందని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చందలూరు గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి (44) అనే వ్యక్తి పండించిన వరిధాన్యం విక్రయించి రోజు మద్యం సేవించేవారన్నారు. దీంతో అతని భార్య వసుంధర మనకు ఇద్దరు అడపిల్లలు ఉన్నారు ఇలా అయితే ఎలా వారి భవిష్యత్తు వచ్చిన డబ్బుంతా తాగడానికి ఖర్చుచేస్తున్నారని మందలించగా దీంతో ఆమె భర్త కృష్ణారెడ్డి తనను మందలిస్తారని అవేదన వ్యక్తం చేసి పంటలో ఉపయోగించే గడ్డిమందు తాగాడన్నారు. ఇది గమనించి బంధువుల సహాయంతో ఆతన్ని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. అక్కడ పరిస్థితి విషయమించడంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతిచెందాడన్నారు. భార్య వసుంధర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ఫిర్యాదు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

# విశిష్ట సేవలకు.. ఉత్తమ పురస్కారం

**– కోసిగి సిఐ మంజునాథ్‌కు ఉత్తమ ప్రశాంస పురస్కారం..**

**కోసిగి, జనవరి 26, ప్రభాతవార్త**

పోలీసు శాఖలో విశిష్ట సేవలను అందించిన కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్‌కు ఉత్తమ ప్రశాంస పురస్కారం లభించింది..దీంతో సోమవారం కర్నూలు లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, డిజీపీ విక్రాంత్ పాటీల్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డును సిఐ మంజునాథ్ అందుకున్నారు.. కోసిగి సర్కిల్‌లో ఉన్న పెద్దకడబూరు, కోసిగిపోలీసు స్టేషన్‌లకు సంబందించి శాంతి, భద్రతల విషయంలో ఎప్పటికప్పుడు ఎస్ఐలను అప్రమత్తం చేస్తూ రెండు స్టేషన్‌లను నిరంతరం పర్యవేక్షిస్తుడడం జరిగింది.. ముఖ్యంగా పోలీసు శాఖకు సేవలను అందించడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికివారిధిగా పనిచేస్తూ జిల్లా అధికారుల మెప్పును పొందారు..ఈ సందర్భంగా సిఐ.మంజునాథ్ పనితనాన్ని గుర్తించిన జిల్లాఅధికారులు ఉత్తమ ప్రశాంస అవార్డుకు ఎంపిక చేసారు..



## ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు



**కొత్తపల్లె, జనవరి 26, ప్రభాతవార్తః** గణతంత్ర దినోత్సవం సందర్బంగా మండల పరిధిలోని ఉత్తమసేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసలు దక్కాయి. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షొరాణ్‌ల చేతుల మీదుగా మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఉమారాణికి, అదేవిధంగా మండల పరిధిలోని ఎర్రమఠం ప్రాథమిక వైద్యశాలలో వైద్యాధికారిగాపనిచేస్తున్న జబీర్, వీఆర్వో రామసుబ్బయ్య, కానిస్టేబుల్ శోభన్‌లకు వారి సేవలు గుర్తించి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఉత్తమ అవార్డులకు ఎంపికైన తహశీల్దార్ ఉమా రాణి మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఉత్తమ సేవలను గుర్తించి అధికారులు ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మాసేవలు గుర్తించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్న ఉద్యోగులకు అయా శాఖల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా గిరిజన సాధికారిత సంక్షేమ అధికారి



**కర్నూలు అర్బన్ జనవరి 26 ప్రభాతవార్త** కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్లా ఖమర్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా గిరిజన షెడ్యూల్ తెగల సాధికారిత సంక్షేమ అధికారి దేవళ్ళ సురేష్, తన సేవలకు గుర్తింపుగా బెస్ట్ అచీవ్మెంట్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా దేవళ్ళ సురేష్ జిల్లా కలెక్టర్ కు, అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మాధవ రాజు



**కర్నూలు జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి :** 77 వ గణతంత్ర దినోత్సవ సందర్బంగా బెస్ట్ కామెండేషన్ అవార్డును కమ్యూనిటీ మెడిసిన్ తరుపున ఎమ్‌పి హెచ్ ఎస్ ఎ మాధవ రాజు కి కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. చిట్టీ నర్సమ్మ మరియు కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డా సింధియా శుభప్రద మేడం చేతుల మీదుగా కమ్యూనిటీ మేడిసన్ విభాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం జరిగింది. ఇందుకుగాను ప్రిన్సిపాల్ మరియు హెచ్. ఓ డి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## బొమ్మిరెడ్డిపల్లిలో బండలాగుడు పోటీలు

**వెల్దుర్తి, జనవరి26, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం పామయ్యతాత తిరుణాల ఉత్సవాల్లో భాగంగా వాలు గ్రామపెద్దలు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి శైలజసుబ్బరాయుడు,జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,గ్రామప్రజలతో కలిసి సోమవారం ఒంగోలుజాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను పూజా కార్యక్రమాల అనంతరం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడుతో కలిసి బండపైకి ఎక్కి తలపాగ చుట్టి చెర్నకోలా తిప్పుతూ ప్రారంభించారు. అనంతరం బండలాగుడు పోటీల నిర్వహణ కమిటీ సభ్యులతో పత్తికొండ ఎమ్మెల్యేకెఇ శ్యాంబాబు,కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్‌ను శాలువ,పూలమాలలతో సన్మానించారు.ఈపోటీలలో విజేతలకు మొదటిబహుమతి రూ.50వేలు (ఎం.అక్షరారెడ్డి, అనన్యరెడ్డి, నాగర్‌కర్నూలు, తెలంగాణ), ఈ సందర్బంగా సుబ్బ రాయుడు మాట్లాడుతూ 27న మంగళవారం గిరకబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.మొదటిబహుమతి రూ.20వేలు,రెండోబహుమతి రూ.10వేలు, మూడోబహుమతి రూ.5వేలు నగదును విజేతలకు దాతలచే ఇవ్వబడునన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య,జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,మాంటిస్సోరి కర్నూలు విద్యాసంస్థల నిర్వాహకులు క్రిష్ణమోహన్,జిల్లా తెదేపా నాయకులు చెర్లకొత్తూరు పుల్లయ్య,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, ఎం.రామాంజనేయులు, మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మీరెడ్డి,రామళ్లకోట రామక్రిష్ణఆచారి,యల్.నగరం మహీధర్‌రెడ్డి,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,కలుగోట్ల సర్పంచ్ మద్దిలేటి,నర్సాపురం రాముడు, మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులు కోదండపాణి, కళ్యాణ్,శ్రీనాథ్,నాగరాజు,భరత్ తదితరులు పాల్గొన్నారు.



## 77వ గణతంత్ర దినోత్సవ అవార్డులు అందుకున్న సిబ్బంది



**కర్నూలు హాస్పిటల్ జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎల్. భాస్కర్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ పదవులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అందరికి ప్రశంసా పత్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎల్. భాస్కర్ , జిల్లా ఎమినేషన్ అధికారి డాక్టర్ ఉమా, జిల్లా మలేరియా అధికారి శ్రీ నూకరాజు మరియు ఆర్ బి ఎస్ కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మరియు ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు మరియు ఏవో అరుణ ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు పనిచేయు వారికి కూడా ప్రశంసా పాత్రాలను అందజేయడం జరిగినది.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎక్సైజ్ సి.ఐ. లలితాదేవి



**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త:** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా ఆలూరు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.లలితాదేవి కి ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం కర్నూలు కలెక్టర్ డా.సిరి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సంధర్బంగా ఎస్సై నవీన్ జెండావిష్కరణ చేశారు. అనంతరం సి.ఐ.కి ఉత్తమ అవార్డు రావడంతో స్టేషన్ ఎస్సై సిబ్బంది అభినంధనలు తెలిపారు.

## ఉత్తమ తహాశీలుదారుగా కోవెలకుంట్ల తహాశీలుదారు



**కోవెలకుంట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** రెవెన్యు శాఖ తరుపున ఉత్తమ తహాశీలుదారుగా కోవెలకుంట్ల యంఅర్ఓ పవన్‌కుమారరెడ్డి ఎంపికైనారు. 77వ గణతంత్ర దినోత్సవాని పురస్కరించుకుని ఉత్తమ సేవలు అందించిన అదికారులకు కలెక్టరు అవార్డులు అందించారు, అందులో బాగంగా కోవెలకుంట్ల తహాశీలుదారు పవన్‌కుమారరెడ్డి ఎంపిక కావడముతో అయనకు కలెక్టరు రాజకుమారి సోమవారము అవార్డును అందించారు.

## ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు, ప్రసంశాపత్రాలు



**నంద్యాల, జనవరి 26, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా వివిద శాఖలతో పాటు ఉత్తమ యన్‌జిఓ ఎంపికైన ఎరుకలి రాజేశ్వరమ్మకు జిల్లా కలెక్టరు రాజకుమారి, జిల్లాయస్‌పి సునీల్‌షేరాన్, ప్రసంశాపత్రాన్ని అందించారు. యన్‌జిఓ తరుపున ఎరుకలి రాజేశ్వరమ్మ, రెవెన్యు శాఖలో డిఅర్‌ఎ రాంనాయక్, మున్సిపల్ శాఖ తరుపున కమీషనరు బండిశేషన్న, సమాచార శాఖ తరుపున డిఅర్ఓ మల్లికార్జునయ్య, ఇంకా తదితరులకు కలెక్టరు ప్రసంశా ప్రతాలు అందించారు.

## గణతంత్ర దినోత్సవ విశిష్ట సేవలు అందించిన వాళ్లకి పురస్కారాలు



**కర్నూలు హాస్పిటల్ జనవరి 25 ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య రంగంలో విశిష్టమైనసేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన డాక్టర్లకు ఘనంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడీ డాక్టర్ సావిత్రి సుధాకర్ తో పాటు అనస్థీషియా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈదూర్ మహేష్ గారిని వారి ఉత్తమ వైద్య సేవలకుగాను సత్కరించారు. ఈ సందర్భంగా కేఎంసి ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ గారు తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి డాక్టర్ల సేవలను అభినందించారు.

## వైసిపి పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా.. కాటసాని శివ నరసింహా రెడ్డి



**కర్నూలు అర్బన్ జనవరి 26 ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని ర్రాభూపాల్ రెడ్డి కుమారుడు కాటసాని శివ నరసింహ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని యువకులు, నాయకులు కార్యకర్తలు కాటసాని అభిమానులు భారీ సంఖ్యలో కాటసాని నివాసానికి చేరుకొని గజ మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించకుండా మోసం చేశారని, ప్రతి ఏడాదికి జాబు క్యాలెండర్ ప్రకటిస్తామని నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## బాలకృష్ణతో గణతంత్ర వేడుకల్లో హేమ సుందర్ రెడ్డి



**డోన్ రూరల్ జనవరి 26 ప్రభాతవార్త :** రిపబ్లిక్ డేని పురస్కరించుకొని సోమవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న బసవ తారక రామ్ ఇండో అమెరికన్ హాస్పిటల్ నందు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రపంచ ప్రఖ్యాత పద్మభూషణ్ డాక్టర్ నోరి దత్తాత్రేయ గారి తో పాటు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు ఈ సందర్బంగా హేమ సుందర్ రెడ్డి బిజెపి నాయకురాలు గీతామాదురి గణతంత్ర వేడుకల్లో వారితో మాట్లాడే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం లో రాజ్యాంగ విలువలను గుర్తు చేసుకుంటూ దేశ సార్వభౌమత్వం ఐక్యత సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు సాగాల్సిన అవసరం మరింత బలంగా గుర్తు చేస్తుందని పేర్కొన్నారు భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటేలా మనమంతా ఐక్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు ఎంత మహోన్నతమైన వ్యక్తుల మధ్యలో నాకు పాల్గొనే అవకాశం ఇచ్చిన వైద్య సిబ్బందికి హాస్పిటల్ వారికి ధన్య వాదాలుభారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటేలా మనమంతా ఐక్యంగా పనిచేద్దాంఅని పిలుపు నివ్వడం జరిగింది, ఇంత మహోన్నత మైన వ్యక్తుల మధ్యలో నాకు కార్యక్రమం లో పాల్గొనే అవకాశం ఇచ్చిన వైద్య సి ధన్యవాదములు తెలియజేసారు,

## రెప రెప లాడిన మువ్వన్నెల జెండా



**కోవెలకుంట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని అన్ని ప్రభుత్వం ,ప్రవేటు శాఖ యందు 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భము అన్ని కార్యాలయా మీద జెండా రేప రెపలాడింది,అందులో బాగంగా గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈఓ ప్రకాశ్‌నాయుడు జెండాను అవిస్కరించి అనంతరము బివిసుబ్బారెడ్డి పార్కు నందు ప్రత్యేక గ్రామ సభనిర్వహించారు. అలాగేస్థానిక ఎక్షైజ్ స్టేషన్ నందు సిఐ సందీప్‌యాదవ్ జెండాను అవిస్కరించారు. సప్తగిరి పాఠశాల్లో నాగేశ్వరరెడ్డి, ప్రభుత్వం హైస్కూలు నందు ప్రదానోపాధ్యాయులు వెంకటరాముడు, ప్రగతి పబ్లిక్ స్కూలు నందు యస్ఎ గఫూర్, యస్అర్ కాలేజిలో శంఖరరెడ్డి, సర్కిల్ కార్యాయలంలో సిఐ హనుమంతునాయక్, పోలీసుస్టేషన్ నందు యస్ఐ మల్లికార్జునరెడ్డి ,ప్రభుత్వం అసుపత్రి నందు డాక్టరు చంద్రశేఖరరెడ్డి ఉర్దూపాఠశాల్లో సాదిక్,మార్కెట్ యార్డు నందు సెక్రటరీ నారాయణస్వామి,చిదానంద్ పాఠశాల నందు గురుస్వామి, సబ్ రిజిష్టరు కార్యాలయం నందు శ్రీనివాసరావు, రెవెన్యు కార్యాలయం నందు తహాశీలుదారు పవన్‌కుమారరెడ్డి, యంపిడిఓ కార్యాలయంలో యంపిడిఓ వరప్రసాదు, వెలుగు కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు, ఉపాది నందు ఎపిఓ శ్రీకళారెడ్డి, మువ్వన్నెల జెండాను అవిస్కరించారు.

## హోమియోవైద్యశాలకు పత్తికొండ ఎమ్మెల్యే భూమి పూజ



**వెల్దుర్తి, జనవరి26, ప్రభాతవార్త** మండల కేంద్రమైన వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాల ప్రాంగణంలో సోమవారం రూ.30లక్షల నిధులతో నిర్మించనున్న హోమియోపతి వైద్యశాల నూతన భవనానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వెల్దుర్తికి చేరుకోగానే వెల్దుర్తి సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్.బాల చంద్రారెడ్డి,హోమియోపతి వైద్యశాల వైద్యురాలు డాక్టర్.భారతీదేవిలు పూలబోకే అందించి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.బాల చంద్రారెడ్డి, హోమియోపతి వైద్యురాలు డాక్టర్.భారతీదేవి, డాక్టర్.సాహిత్యజయరాం, డాక్టర్.సోమ శంకరవరప్రసాద్,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, సూదేపల్లి జయరామడు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.